


# శాపగ్రస్తుడు

- తాడేపల్లి భాగ్యలక్ష్మీమాధవ

కన్నెగా మన్నపుడే, కుంతీదేవి వరప్రభావంతో... సూర్యుని వలన కర్ణుని, కని...లోకనిందకు భయపడి, పసిబాలుని పెట్టెలో పెట్టి... గంగానదిలో ఒదిలి వేసింది. తన సేవలచే మునిపుంగవుని సంతుష్టుని చేసి... తద్వారా వరం పొందిన ఆమె... ఆ వర పరీక్షనిమిత్తమై.. సూర్య దేవుని పిలవటం, ఆయన పుత్రుని అనుగ్రహించ టం జరిగిపోయింది... వరప్రసాది అయిన ఆ బాలుడు సహజ కవచకుండలాలతో జన్మించి... మహాభారతం లోని ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయినాడు.

* * * * *

"తన భార్యలైన కుంతీ, మాద్రులను తీసుకుని పాండురాజు... విలాస యాత్రగా అడవికి వెళ్ళాడు. అందమైన అడవి పూలతో విలసిల్లే ఆ అడవిలో... ప్రకృతి సౌందర్యం చూడముచ్చటగా ఉంది... కిలకిలరా వాలతో సంగీతాన్ని వినిపించే రకరకాల పక్షులు... ఎదురూ బెదురూలేక అటూ... ఇటూ పరుగు పెడుతున్న లేడికూనలు... ఉరకలు వేసే జలపాతాలు ఆహ్లాదకరమైన వాతావరణం...

అందమైన ఆ ప్రకృతి సౌందర్యం చూసిన మాద్రి, కుంతీ పరవశించిపోయారు.

"అడవిలో ధనుర్బాణాలు పట్టుకుని అటూ... ఇటూ తిరుగుతూ... ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించే పాండురాజుకి, దూరాన చెంగు చెంగున గెంతుతూ... మధ్య మధ్య... పచ్చని పసిరిక మేస్తూ బెదురు చూపులతో... అటూ...ఇటూ చూస్తూ సరాగాలాడు తూ మైథునానికి సిద్ధపడుతున్న లేళ్ళ జంట కనుపించింది.

"సహజ గురితో మైన వేట మక్కువతో అపురూప మైన ఆ జంట ఆనందాన్ని గ్రహించలేక చేతిలోని విల్లుని వెంటనే సంధించి ఆనందంగా గెంతుతున్న ఆ జంటలోని ఆడలేడిని కూల్చేశాడు... గురితప్పక సూటిగా తగిలిన ఆ బాణంతో భర్తను తన సరస సల్లాపాలతో మైమరపించే ఆ లేడి నాథా! అనే ఆర్తనాదంతో క్రిందపడి ప్రాణం వదిలింది.

"మానవ గొంతు... అతిదీనంగా వినపడగానే దూరంగా ప్రకృతి సౌందర్యంలో లీనమైన కుంతీ మాద్రులు నిర్ఘాంతపోయారు.

"తాము తప్ప వేరే స్త్రీ ఆ అడవిలో కనుపించదే... మరి... ఆ ఆర్తనాదం ఎవరిది?

ఇద్దరూ పరుగెత్తుకొచ్చారు.

"క్రింద పడిన వెంటనే ఆడలేడి ఒక ముని భార్యగా మారిపోయి క్రిందపడి గిలగిలా తన్నుకుంది.

ఆయన కళ్ళు అగ్ని గోళాల్లా మండిపోయాయి.

"అనుకోని ఈ సంఘటనకు పాండురాజు తెల్లబో యాడు. అతని నోట మాటరాలేదు. భయంతో గజగజలాడాడు.

"కుంతీ, మాద్రి అలా తెల్లబోయి నిలుచుండి పోయారు.

"చనిపోయిన భార్య వంక ఓ సారి చూశాడా ముని.

"ఆయన కళ్ళముందు... క్షణం క్రితం తన సరససల్లాపాలతో మురిపించి, కురిపించిన తన భార్య కదలాడింది. ఇపుడు విగత జీవియై తనని ఒంటరిగా వదిలి అలా నేలమీద పడివున్న ఆమెను చూస్తున్న కొద్దీ ఆయనలో కోపం పెరిగిపోయింది.

"ఓ...రాజా! నువ్వెవరో నాకు తెలియదు. కాని

లేడిజంట రూపంలో సుఖిస్తున్న మమ్మల్ని అన్యాయంగా విడదీయటమే కాకుండా నాకు భార్యావియోగం కలిగించావు. జాత్యహంకారంతో రక్షించవలసిన నీవే భక్షించావు. కామక్రీడలో ఒక భాగంగా లేడి జంటగా సుఖించే మమ్మల్ని ఆ సుఖం నుంచే శాశ్వతంగా దూరం చేశావు. అందుకు తగిన శిక్ష నీకు విధిస్తున్నాను. నన్ను నా భార్యనుండీ విడదీసి నన్నాసుఖం నుంచీ విడదీసిన నువ్వు ఈ జన్మంతా ఆ సుఖానికి నోచుకోకుందువు గాక! అలా కాకుండా నీ భార్యలతో ఆ సుఖం అనుభవించిన మరుక్షణం నీవు మృత్యువు వాతపడుదువు గాక. అలా శపిస్తూనే ఆ ముని భార్యమీద వాలి ప్రాణం కోల్పోయాడు.

''పాండు రాజు నిర్జీవిలా నిలుచుండి పోయాడు.

''కుంతీ...మాద్రి నిర్ఘాంతపోయారు.

''భయంకరమైన ఆ శాపాన్ని ఉపసంహరించుకోగల ఆ ముని కూడా ప్రాణం కోల్పోయాడు.

''జన్మంతా ఆశాపాన్ని మోయక తప్పదు.

''కుంతి తేరుకుంది. మాద్రిని కూడా కుదిపేసింది. మెమ్మదిగా ఆమెనిప్రక్కకు తీసుకెళ్ళింది. తల్లడిల్లుతున్న మాద్రిని ఓదార్చింది.

''రోదిస్తున్న భర్త దగ్గరకొచ్చింది.

''అతని భుజం మీద చేయివేసి మెమ్మదిగా అతన్ని పైకె లేపింది. భార్యవంక బేలగా చూశాడు పాండురాజు. కళ్ళతోనే అతన్ని ఓదార్చింది కుంతి.

''ఆయన కళ్ళకి ఆమె ఒక శాంతి దూతగా కనుపించింది.

* * * * *

''అంతఃపురంలో కుంతీ మాద్రి మాత్రమే ఉన్నారు. చెలికత్తెలను సహితం తమ దాపులో లేకుండా జాగ్రత్త పడ్డారు ఆ అక్కాచెల్లెళ్ళు.

''విచారంగా కూర్చుని మాద్రి గడ్డం పట్టుకుని ఆమె ముఖం పైకెత్తింది కుంతి.

తత్తెతి అక్క ముఖంలోకి చూసింది మాద్రి.

''మాద్రిని చూసేసరికి కుందికి కూడా దుఃఖం ఆగలేదు. అయినా బయటపడకుండా నిగ్రహించుకుంది.

''చూడు! చెల్లీ... ప్రేమగా మాద్రి తలనిమిరింది.

''కుంతి నడుం చుట్టూ చేయి వేసి ఆమె చీరకుచ్చెళ్ళతో ముఖం దాచుకుంది. ఆమెకి ఎంత అపుకుందామన్నా దుఃఖం ఆగలేదు. వెక్కిళ్ళు పడుతున్న ఆమెని అలాగే ఉండనిచ్చింది కుంతి కొంచెంసేపు.

''దుఃఖాన్ని దిగమింగుకుంది మాద్రి.

''చూడు! చెల్లీ! నువ్వలా దిగులుగా ఉంటే ఎలా చెప్పు మనం ధైర్యంగా ఉండకపోతే ఆయన సంగతేమిటి! మనకి కావలసింది ఆయన క్షేమంగా ఉండటం. అందుకు మనం ఏదైనా త్యాగం చెయ్యాల్సిందే! సాధ్యం అయినంత వరకూ ఆయనకు... ఆయనకు... ఆ కోరిక కలుగకుండా చేయటం చెప్పలేక చెప్పింది కుంతి.

''తనకంటే ఎంతో చిన్నది! నిండు యవ్వనవతి.. ఉరకలు వేసే వయసు ఎలా తట్టుకుంటుందో! ఏమో! అయినా తప్పదు! తమకి భర్తే కాదు ఈ సామ్రాజ్యానికి చక్రవర్తి ఆయన అందరివాడు. కేవలం క్షణికమైన కామవాంఛతో ఆయనను అందరికీ దూరం చేయలేరు. అందుకే తమకి కఠోరమైన దీక్ష తప్పదు. తన సంగతిఎలా ఉన్నా అనుక్షణం మాద్రిని కనిపెట్టి ఉండవలసిన బాధ్యత తనమీద ఉంది.

''భగవాన్! నాకెంత కఠిన శిక్ష విధించావయ్యా! మౌనంగా రోదించింది కుంతి.

''నిండుకుండలా తొణకకుండా ఉన్న కుంతిని చూసి ఆమె చేతిలో చేయివేసింది మాద్రి నియమ ఉల్లంఘన చేయనని. తేలికగా నిట్టూర్చింది కుంతి.

''కుంతీ!...

''మౌనంగా భర్తవంక చూసింది కుంతి.

''నిన్నొక మాట అడగనా!'' దీనంగా చూశాడు పాండురాజు.

''ఒకింత చలించింది కుంతి. అయినా బయట పడకుండా అడగండి! ప్రభూ! అంది ప్రేమగా.

''చూడు! ఓసారి నీవే చెప్పావు! మునీశ్వరులిచ్చిన వరం!... ఆ వరప్రభావంతో వంశం నిలపమని వేడుకుంటున్నాను. కురువంశం నిర్వీర్యం కాకుండా కాపాడు. భార్య రెండు చేతులూ పట్టుకున్నాడు పాండురాజు.

''భర్త కోర్కెను కాదనలేకపోయింది.

''దీక్షగా మంత్రం జపించింది.

''యమధర్మరాజు వలన ధర్మరాజుని, ఇంద్రుని వలన అర్జునుని, వాయుదేవుని వలన భీమునీ కుమారులుగా పొందింది.

''తనతోపాటు అకుంఠిత దీక్షాపరురాలైన మాద్రిని కూడా మాతృమూర్తిని చేసింది.

''అశ్వనీ దేవతల వలన నకుల, సహదేవులను పొందింది మాద్రి.

''పాండు రాజు ఆనందానికి అంతులేదు.

''ధర్మరాజు, భీముడు, అర్జునుడు, నకులుడు, సహదేవుడూ అల్లారు ముద్దుగా పెరగసాగారు. వారే పాండవులు.

ధృతరాష్ట్రునికి నూర్గురు కుమారులు, ఒక కుమార్తె కలిగారు. వారే కౌరవవులు.

* * * * *

ప్రశాంత వాతావరణంలో కొంతకాలం గడపాలని నిశ్చయించుకున్నాడు పాండురాజు.

భార్యలిద్దరినీ తీసుకుని తిరిగి అడవికి బయలు దేరాడు.

కుంతీ, మాద్రి ఒకరితో ఒకరు కూడాబలుక్కున్నారు. దృఢమైన నిర్ణయం ఇద్దరి కన్నులలో ప్రతిఫలించింది.

* * * * *

ప్రకృతి మాత పులకించే వసంత మాసం. ఎక్కడ చూసినా పక్షుల కిలకిల రావాలే. ఎటు చూసినా పూబాలల సరాగాలే చెంగున ఎగిరే లేడిపిల్లలు కొండ చరియల మీదనుంచే దూకే జలపాతాలు, ఎటుచూసిన ఒడలు పలకరించే సోయగాలే. లేచిగుర్లు కొరుకుతూ... మత్తెక్కి కూసే కోయిల గొంతుకి ప్రతిగా తను కూడా కూసింది మాద్రి చిలిపిగా.

ఎప్పుడూ గంభీరంగా ఉండే కుంతి కూడా చెల్లెలి చిలిపి అల్లరికి పక్కున నవ్వింది.

మనోహరంగా చల్లని వెన్నెలలా ఉన్న ఆ నవ్వు పాండురాజు మనసులో మన్మధ బీజాన్ని నాటింది. ఇదేదీ గమనించని ఆ అక్కాచెల్లెళ్ళు గతాన్ని మరచి పసిపిల్లల్లా కేరింతలు కొడుతూ ఆ అడవంతా ఆనందంగా తిరగసాగారు.

తదేకంగా వారినే చూస్తున్నాడు పాండురాజు.

''కుంతి!'' భర్త పిలుపుకీ... అతని గొంతులోని మార్దవానికి ఉలిక్కిపడి ఈలోకంలో వచ్చింది కుంతి. గతం కళ్ళముందు తిరిగింది. తామెంత తప్పు చేశామో అర్థం అయిపోయింది.

''అసలు ఇలా వనవిహారానికి రావటమే తప్పు! వచ్చిన వారు ఊరుకున్నారా! ఉహూ! మహర్షిలా మారిన భర్త మనసులో అల్లకల్లోలం రేపారు.

కుంతి మనసెందుకో కీడుని శంకించింది.

వెంటనే పాండురాజు పిలుస్తున్నా వినిపించుకోక ఇపుడే వస్తాము స్వామీ! అంటూ మాద్రి చేయిపట్టుకుని అక్కడ నుంచీ లాక్కుపోయింది.

నిట్టూర్చాడు పాండురాజు.

మధ్యాహ్నం అయింది. పాండురాజు అలాగే కూర్చుండిపోయాడు.

ఆహారాన్ని అమర్చి భర్తకి తన ముఖం చూపలేక మాద్రికి అన్ని విధాలా హెచ్చరించి భర్తను తీసుకురమ్మని పంపింది కుంతి.

మాద్రి భయపడుతూనే భర్త దగ్గరకెళ్ళింది.

* * * * *

ఎంతసేపటికీ మాద్రి జాడలేదు. భర్త రాలేదు. కుంతికి కంగారు ఎక్కువయింది. నెమ్మదిగా లేచి బయలుదేరింది. రెండడుగులు వేసిందో లేదు అక్కా అంటూ రోదిస్తూ పరుగెత్తుకొచ్చింది మాద్రి.

ఆమె వెక్కిళ్ళతో ఎక్కెక్కిపడుతోంది.

''ఏమయింది చెల్లీ! ఆయనేరీ'' కంగారుగా అడిగింది కుంతి.

''అక్కా!'' బావురుమంటూ కుంతి కాళ్ళు పట్టుకుంది మాద్రి.

కుంతి కంతా అర్థం అయిపోయింది.

''స్వామీ!'' అంటూ పరుగెత్తింది.

ప్రకృతి వైపరీత్యానికి, మన్మధతాపానికి ఆగలేక భార్యను చూడగానే ఆమె ఎంత చెప్పినా వినక కామాగ్నిలో దహించుకు పోతూ ఆమెని బలవంతంగా అనుభవించాడు పాండురాజు మునిశాపాన్ని కూడా లక్ష్యపెట్టకుండా.

కామ ప్రవృత్తి ఎంత బలవత్తరమైనది.

క్రిందపడి కొట్టుకుంటున్న భర్తను చేరి బావురుమన్నారిద్దరూ. క్షణాల మీద పాండవులను పిలిపించారు.

కుమారులను చివరిసారిగా దగ్గరకు పిలిచాడు పాండురాజు.

''నాయనలారా! మీకు నేనొక చిత్రమైన వరం ఈయబోతున్నాను. అదేమంటే... నేను చనిపోయాక నా ఈ కళేబరాన్ని మీరు ఖననం చేయవద్దు! మీరు ఐదుగురూ పంచుకుని తినండి. నరమాంస భక్షణ! అనుకోవద్దు తద్వారా మీకు జయం కలుగుతుంది. చెబుతూనే ప్రాణం ఒదిలాడు పాండురాజు. పాండవులు

# పెళ్ళివారమండి

## "సర్ప్రయిజ్"

కోఠి ఆంధ్రాబ్యాంక్ సర్కిల్ వద్ద క్రిక్కిరిసిన జనం. ఉన్నవేళ ఉమెన్స్ కాలేజీ గేటునుంచి నెమ్మదిగా బయటకు వస్తున్న రాధారాణి రోడ్డుకు అవతలి వైపున దృశ్యం చూసి నిర్ఘాంతపోయింది. మగవాళ్ళంటే అసహ్యించుకొనే వనజ పరాయి వ్యక్తితో మాట్లాడుతుం దంటే ఉమెన్స్ కాలేజీలో ఎవరికైనా ఆశ్చర్యం కలిగించవచ్చు. రాధారాణి రాకను గమనించిన అవతలి వ్యక్తి సిగ్నల్ ఇవ్వటం వనజ వెంటనే వెనుకకు మళ్లటం ఒక్కసారిగా జరిగిపోయాయి.

ఉమెన్స్ కాలేజీ బస్‌స్టాప్‌లో రాధారాణి నిలబడిం దన్న మాటేగాని ఆమె మనసు ఆధీనంలో లేదు. "మగవాళ్ళు చాలా స్వార్థంతో ఉంటారు. ఆడవాళ్ళను కేవలం ఆటవస్తుగా భావించి, జీవితాలతో చెలగాటం ఆడాలని చూస్తారు. ప్రేమ కోసం నే జీవిస్తున్నానని కల్లబొల్లి కబుర్లు చెప్పే మగాళ్ళను అసలు నమ్మకూడదు. పెళ్ళి విషయానికొస్తే తల్లితండ్రులు ఖాయపర్చిన సంబంధాన్నే ఓకే చెయ్యాలి?" అనేక సందర్భాలలో వనజ అన్న మాటలు రాధారాణికి గుర్తొచ్చాయి. స్నేహానికి ప్రతిరూపంగా ఉండే వనజ, రాధారాణి ఉమెన్స్ కాలేజీలో స్నేహితులు కాదు. చిన్నప్పటి నుంచి ఇద్దరూ కలిసి చదువుకోవటం వల్ల ఇద్దరికీ వల్లమాలిన అభిమానమే! "అయినా వనజ గురించి ఇంతగా ఆలోచించవలసిన పనేముంది?" మనసులోనే రాధారాణి మదన పడింది.

"మరీ లవ్ ఈజీగా ఉన్నావు. ఏమయ్యిందే ఈవేళ" ఏకాంతాన్ని భరించలేని వనజ సహజధోరణిలో ప్రశ్నించింది.


"అనుమానాలు మనసులో వుంచుకొంటే పెను భూతాలవుతాయంటారు. నిన్నొక విషయం అడ గనా?" సూటిగా రాధారాణి అడిగింది.

"అడుగు... నా దగ్గర సీక్రెట్స్ ఏమైనా ఉంటేగా!"

"ఇందాక రోడ్డుకు అవతల నిలబడి మాట్లాడుతు న్నాడే! అతనెవరు?" సూటిగా మనసులోని అనుమా నాన్ని బయట పెట్టింది రాధారాణి.

"అతనా... జస్ట్ నాకు ఫ్రెండ్ సరదాగా మాట్లాడుతాడు. అంతేగాని అతనికీ, నాకూ అంతగా పరిచయం లేదు" వనజ వెంటనే జవాబిచ్చింది.

"ఏమో! నీ ప్రవర్తన్ని చూస్తుంటే అతన్నే నీ కొంగుకు ముడేసుకొనేలా ఉన్నావే. కొంతసరీసి అటువంటి దేమైనా చేస్తే ఈ పిచ్చిముండకు చెప్పరాదు" వనజ మనసులోని సీక్రెట్‌ని లాగాలని రాధారాణి ప్రయత్నించింది.




"నన్నింత చీప్‌గా చూస్తావని కలలో కూడా ఊహించలేదు. అయినా అడిగావు కాబట్టి చెబుతున్నాను పెళ్ళంటూ చేసుకొంటే మా పేరెంట్స్ సెటిల్ చేసిన దానినే అంగీకరిస్తాను తెలుసా!" వనజ కోపంగానే బదులిచ్చింది.

డిగ్రీ పూర్తయ్యాక ఒక ఇంటికి ఇల్లాలైన రాధారాణికి వనజ వెడ్డింగ్ కార్డు అందింది. భర్తను వెంటతీసుకొని ముహూర్తం సమయానికి రాధారాణి పెళ్ళికి హాజరయ్యిం ది. చూసిన వెంటనే ఆప్యాయతగా దగ్గరకు తీసుకొనే వనజ తల్లితండ్రులు దిగులుగానే పెళ్ళి పందిట్లో సంచరించటం రాధారాణికి బాధనిపించింది. "సెం మిస్ అవ్వకుండా వచ్చిందే!" అని డియరెస్ట్ ఫ్రెండ్‌ను సర్ప్రయిజ్ చెయ్యాలని మండపం వద్దకు వెళ్ళిన రాధారాణి ఆశ్చర్యపోయింది. ఆరోజు కాలేజీ బయట వనజ మాట్లాడిన వ్యక్తి పెళ్ళికొడుకు ఒకేలాగున్నారు. "అమ్మాయి తల్లితండ్రుల్ని ఎదిరించి ఇంటర్‌కేస్ట్ మ్యారేజ్ చేసుకుంటుందండి... ఏమైనా ఈరోజుల్లో పిల్లలు చాలా..." పందిట్లో మూలగా కూర్చుని గుసగుసలాడుకొంటున్న వారి మాటలు రాధారాణికి వినిపించాయి.

—ప్రభాకరరావు

## పెళ్ళివారమండి

మీ పెళ్ళిచూపుల అనుభవాలను
వ్రాసి పంపండి ప్రచురిస్తాం

— ఎడిటర్.



## భాగ్యశ్రీ చిత్రాలు

ఇప్పటివరకూ మళ్ళీ నటించనని చెప్పిన 'మైనే ప్యార్ కియా' హీరోయిన్ భాగ్యశ్రీ ప్రస్తుతం 3 సినిమాలలో నటించేందుకు అంగీకరించింది. అం దులో రెండింటిలో ఆమె భర్త హిమాలయ్ దస్సానీ, మూడో చిత్రంలో గోవిందా హీరో.

ఒకరిముఖం ఒకరు చూసుకున్నారు.

జుగుప్సాకరమైన ఆ కార్యానికి వారి మనసు అంగీకరించలేదు.

సహదేవుని శవకాపలాదారునిగా ఉంచి దహన సంస్కారానికేర్పాటు చేయటానికి వెళ్ళిపోయారు.

కుంతి, మాద్రి ఒకరినొకరు కౌగలించుకుని ఏడుస్తూనే ఉన్నారు.

సహదేవుడు తండ్రి ముఖం వంకచూస్తూ అలాగే కూర్చుండి పోయాడు. ఉన్నట్లుండి పాండురాజు శరీరం కదలసాగింది. ఉలిక్కి పడ్డాడు సహదేవుడు.

పరీక్షగా చూశాడు.

ఒక గండరచీమ పాండురాజు బొటన వేలికి కొరికి శరీరం మొత్తాన్నే ఈడ్చుకుపోసాగింది.

"నా శరీరాన్ని పంచుకు తినండి!" అన్న తండ్రి మాటలు ప్రతిధ్వనించాయి.

దాని ఫలితాన్ని కళ్ళారా చూశాడు సహదేవుడు.

ఇక ఆగలేక చీమ కొరికిన బొటన వేలి భాగంలోని ఓ చిన్న మాంసం ముక్కను తీసి నోటిలో వేసుకుని మింగాడు.

ఇంతలో దూరంగా ఘాంఘ్రుమనే పెద్దపులి అరుపువినిపించింది. అయినా చలించక అలాగే కూర్చున్నాడు సహదేవుడు. భయంకరంగా అరుస్తూ పాండురాజు శవాన్ని ఈడ్చుకుపోవటానికి ముందుకు దూకింది పెద్దపులి.

కుంతీ, మాద్రి ఈ భయంకర దృశ్యానికి కెవ్వుమన్నారు. కానీ సహదేవుడు చలించలేదు. అలాగే కూర్చున్నాడు.

"బావా! ఇక ఆపు నీ మాయలు!" అన్న మాటలు అతని కంఠంలోంచి వెలువడ్డాయి.

అంతే! పెద్దపులి అక్కడే ఆగిపోయింది.

మరుక్షణం శ్రీకృష్ణుడు అక్కడ ప్రత్యక్షమయాడు.



## రంజీతా పెళ్ళి

గతంలో మిధున్ చక్రవర్తి తర్వాత అక్బర్ ఖాన్ లతో ప్రేమాయణం నడిపిన నటి రంజిత ఇటీవల పెళ్ళి చేసుకుంది. ఇప్పటికీ నాకు పెళ్ళి కాకుంటే మదర్ థెరిస్సాతో కలిసి సేవా కార్యక్రమాలకి అంకితమయిపోయేదాన్ని— అని అంటోంది రంజిత.

"బావా! అన్నగార్లు తండ్రిగారి దహన సంస్కార ఏర్పాట్లు చేయటానికి వెళ్ళారు. కానీ నేనందుకు ఇష్టపడను. తండ్రిగారు చెప్పినట్లుగా ఆయన మాంసాన్ని పంచుకుంటాం."

"ఛ...ఛ... అదేమి విపరీతం సహదేవా!"

"అవును! బావా! ఒకచిన్న చీమ ఒక రేణువంత మాంసాన్ని తన శరీరాన్నే ఈడ్చుకుపోతోంది. చిన్న గోరుముక్కంత మాంసాన్ని తిన్న నేను భవిష్యత్తునే చూడగలుగుతున్నాను. రాబోయే కురుక్షేత్రం నా కళ్ళముందు తిరుగుతుంది. అందుకే"...

"వద్దు! సహదేవా! అలా చేసినందువలన సహజంగా పొందవలసిన కీర్తిప్రతిష్ఠలు మీకు కలుగవు. అందరికీ భవిష్యత్తు తెలిస్తే దానివలన ఎవరికీ లాభం ఉండదు. ఈ సృష్టి ఉండదు. అందుకే ఈ రహస్యం నీలోనే దాచుకో."

కృష్ణుని మాటలు విన్న సహదేవుడు చిరునవ్వు నవ్వాడు.

"సరే! ఒక షరతు మీద మాత్రం ఒప్పుకుంటాను."

"అలాగే చెప్పు."

"కురుక్షేత్రంలో మా పాండవులలో ఏ ఒక్కరు చనిపోయినా నీ గుండెల మీద నిప్పుపేర్చి దహనం చేస్తాను... ఖచ్చితంగా అన్నాడు సహదేవుడు.

"అలాగే! కానీ ఈ రహస్యం నీలోనే ఉండిపోవాలి." తలూపాడు సహదేవుడు.

* * * * *

"తన బిడ్డలు నకుల సహదేవులను కుంతికప్పగించి సతీసహగమనం చేసింది మాద్రి.

కుంతి తన పిల్లలకంటే ఎక్కువగా పెంచింది నకుల సహదేవులను.

అమాయకంగా... అందంగా ఉండే సహదేవునికి అమన్న భవిష్యత్తు తెలుసునని ఎవరికీ తెలియదు. ఒక్క శ్రీకృష్ణునికి తప్ప.

ఎందుకంటే ఆయన సర్వాంతర్యామి కదా!....

భవిష్యత్తు తెలిసిన సహదేవుడు మాత్రం కుంతికి గారాల బిడ్డే! ●

# అద్భుత ప్రపంచం

## శృంగారంలో బాధ

శంగారపు దృశ్యాలకోసం సినిమాలు చూసే వాళ్ళు చాలా మంది వుంటారు. చాలా సినిమాల విజయం వీటిమీద ఆధారపడి వుంటుంది. కొన్ని సినిమాలలోని శృంగార దృశ్యాలని, సంభోగ క్రీడా విన్యాసాలని పదే పదే చూసి అంగుళం అంగుళం గుర్తుపెట్టుకుని ఆనందించే వాళ్ళువున్నారు.



ప్రేక్షకుల్లో కొందరు యింతగా మురిసిపోయే యీ శృంగార దృశ్యాల చిత్రీకరణలో ఎదురయ్యే అనుభవాలు మాత్రం అంత హాయిగా వుండవు.

నూటికి ఎనభైమంది ప్రఖ్యాత నటీనటులు తమ శృంగార దృశ్య చిత్రీకరణలోని అనుభవాలు చెప్పమంటే ముఖం యిబ్బందిగానే పెడతారు. ఆ వివరాలు చెప్పటానికి సిగ్గుపడి కాదు. అప్పటి అనుభవాలు అంత హాయి అయినవి కాదని వారి బాధ.

'EXCALIBUR' అన్న చిత్రంలో ఎంతో అందమైన సంభోగదృశ్యం వుంది. ఒక సెలయేటి పక్కన పచ్చికలాంటి పరుపుమీద స్త్రీ పురుషులిద్దరూ పూర్తి నగ్నంగా కలిసే దృశ్యం. హీరో హీరోయిన్ నటనకి ఉపక్రమించగానే అక్కడి పచ్చికలో వున్న వందలకొద్దీ చీమలు వీళ్ళ వళ్ళంతా కుట్టి నానాభీభత్సం చేశాయి.

అలాగే మరో సినిమాలో చచ్చే చలిలో ఒక కొలనులో దిగి ఆడామగా కలిసే దృశ్యం. ఒకపక్క నీళ్ళు చలికి గడ్డకడుతుంటే శృంగార భావన కాదు, చచ్చిపోతామేమోనన్నంత భయం వేసింది' అన్నది మరో ప్రముఖ జంట అనుభవం.

చలనచిత్రాలలోని శృంగార దృశ్యాలకి ఒక ప్రత్యేకత, గౌరవం సంపాదించిపెట్టింది గ్లెండా. గ్లెండా జాన్సన్‌కి రెండుసార్లు ఆస్కార్ బహుమతి వచ్చింది. నలభై అయిదేళ్ళు దాటిన యామె శృంగార దృశ్యాల విషయంలో చూపించే జాగ్రత్త కేంద్రీకరణ అద్భుతం. కేవలం దృశ్యాల్లో, పెదాల కదలికలో శృంగార సారాన్ని చూపించటం వల్ల యామె శృంగార నటన ఎందరి ప్రశంసనో పొందింది. 'శంగార దృశ్యాల నటన ఎంతో కష్టం. సరదాగా వుండదు సరికదా మెదడుని తింటుంది! అంటుంది.

మరో ఆస్కార్ విజేత మెరిల్‌స్ట్రీప్. 'నేను శృంగార దృశ్యాలలో నటించినప్పుడు పడే సిగ్గుఅంతా యింతా కాదు. సెట్‌లో కెమేరామాన్ దర్శకుడు తప్ప యింక ఎవరు వున్నా నేను అంగీకరించను. నా యీ స్థితి తెలిసి నిర్మాతలు ఎంతో సహకరించి ఇతరులు ఎవ్వరు ఆక్షణం నన్ను చూడకుండా ఎంతో జాగ్రత్త తీసుకున్నా నాకు సిగ్గే. ఆ దృశ్యం పూర్తి అయితే నాకు నెత్తిమించి పెద్ద బరువు దింపినట్టు వుంటుంది. సినిమాలో ఆ దృశ్యం కొన్ని వేలమంది చూసినా పరవాలేదు. ప్రత్యక్షంగా చూస్తే బాధ కొందరికి.

మరొక నటి ఒక శృంగార దృశ్యంలో నగ్నంగా నటించటానికి, ఆ సందర్భంలో సిగ్గు పోటానికి ఆరునెలలు యింట్లో ఎన్నో గంటలు నగ్నంగా సంచరించింది. ఇలా ఎన్నెన్నో యిబ్బందులు యీ శృంగార దృశ్యాలలో. ఒకరికి ఎంతో సరదా... మరొకరికి అంత బాధ.

— రావు